ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

ఆదివారం 30 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:14




## వేములవాడ పట్టణంలో సెప్టెంబర్ 26,27,28,29 తేదీలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

వేములవాడ,ఆగస్ట్,29:ప్రజాజ్యోతి.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల సన్నాహకం పై వేములవాడ పట్టణంలో త్రినేత్ర ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం..

మిగతా 2 లో

# వేములవాడ రాజన్న సేవలో

## - మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్

## - భీమేశ్వరాలయంలో మంత్రి, విప్ ప్రత్యేక పూజలు



### - రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని స్వామివారికి ప్రార్థన

వేములవాడ,ఆగస్ట్,29:ప్రజాజ్యోతి.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థాన అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మిగతా 2 లో

### వెయ్యి రోజుల దగాపై బీఆర్ఎస్ శ్రేణులు

# సమరభేరి మ్రోగించాలి

### - కాంగ్రెస్ మోసాలపై కదం తొక్కాలి

### - సెప్టెంబర్ 02 నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపు



2 లో



## ప్రభుత్వ పథకాలు అందించడంలో గ్రామ శాఖ అధ్యక్షులే కీలకం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...

కొనరావుపేట,ఆగస్టు.29(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించడంలో గ్రామ శాఖ అధ్యక్షులు కీలకంగా పనిచేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, అన్నారు.

మిగతా 2 లో

# వేములవాడ రాజన్న సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి మంగళహారతులతో స్వస్తివచనాలు పలికి శేషవస్త్రాలతో సత్కరించారు. దర్శనం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. స్వామివారి దివ్య ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. కొత్తకొండ వీరభద్రస్వామి నక్షత్ర మాల ధరించిన సందర్భంగా వేములవాడకు వచ్చినట్లు వెల్లడించారు. కాకతీయుల కాలం నాటి విశిష్టమైన చరిత్ర కలిగిన కొత్తకొండ క్షేత్రం మన సంస్కృతి, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక అని, ప్రజలందరూ ఇటువంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆధ్యాత్మిక భావనతో ముందుకు సాగుతోందన్నారు.ఓటు హక్కుపై పారదర్శకత అవసరం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలు, రాజకీయ పార్టీలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హత ఉన్న ప్రతి పౌరుడి పేరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని సూచించారు. పేర్లు, స్పెల్లింగ్ తప్పులు ఉన్నా లేదా అధికారుల నుంచి నోటీసులు అందినా వెంటనే తగిన ఆధారాలతో అధికారులను సంప్రదించి సవరించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో పర్యటిస్తూ ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. గతంలో కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల పునర్విమర్శపై అనేక వివాదాలు, ఆరోపణలు వచ్చాయని గుర్తుచేసిన మంత్రి, తెలంగాణలో ఈ ప్రక్రియ పూర్తి నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ పట్టణంలో సెప్టెంబర్ 26,27,28,29 తేదీలలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 26,27,28,29 రోజుల్లో వేములవాడ పట్టణంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహించడం జరుగుతుంది..
రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల ,హైదారాబాద్ లోని మరో జట్టుకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారు..
బాయ్స్ 34 జట్లు, గర్ల్ 34 జట్లు పోటీలలో పాల్గొంటాయి.
సుమారు 1358 మందితో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహిస్తున్నాం..
మొన్నటి రోజున రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించుకున్నారం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత క్రీడా మైదానంలో ఎక్కువగా గడపలనీ కోరుకుంటున్నారు..
రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం..
ఒక పండుగ వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుంది..
జాతీయ స్థాయిలో రాణించేలా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ...
క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం...
ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని కమిటీలు వేసుకొని ముందుకు పోతాం..
రాష్ట్ర మంత్రులు, శ్రీహరి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు



రానున్నారు..
యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల్లో పాల్గొనాలి...
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న యువత, క్రీడాకారులు రానున్న రోజుల్లో ఒలంపిక్ లో ఆడేల సీఎం కప్ నిర్వహించారు..
జిల్లా ప్రజలు ప్రముకులు పాల్గొని విజయవంతం చేయాలి...
ప్రతి ఒక్కరికి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు పోతాం..
రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి...

## వెయ్యి రోజుల దగాపై బీఆర్ఎస్ శ్రేణులు సమరభేరి మ్రోగించాలి

మొదటిపేజీ తరువాయి

**మంథని, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):**

అనేక హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను చేసిన మోసాలపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కదం తొక్కాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి ప్రతి మండల కేంద్రంలో వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆయన తెలిపారు.అధికారంలో కి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన వివరించారు. ఓట్ల కోసం ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చారని, ఆ బాకీ కార్డులతో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారని, కాంగ్రెస్ 6 గ్యారెంటీలు, 420 హామీల మోసాలను ప్రతి నియోజకవర్గంలోని గల్లీ గల్లీలో ఎండగట్టాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. వారం రోజుల పాటు ప్రతి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి బీఆర్ఎస్ సమరభేరిని మ్రోగించాలని ఆయన  పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పథకాలు అందించడంలో గ్రామ శాఖ అధ్యక్షులే కీలకం...

మొదటిపేజీ తరువాయి



కోనరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మరియు 28 గ్రామాలకు సంబంధించిన గ్రామ శాఖ అధ్యక్షులు అందరూ మండల అధ్యక్షుడు మానుక సత్యం, ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.మండల శాఖలో గ్రామ శాఖలో నియమితులైన అందరికీ ఆది శ్రీనివాస్, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్, మాట్లాడుతూ నియమింపబడ్డ సభ్యులు అందరూ కూడా గ్రామాలలోని కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఐక్యంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను, పథకాలను పేదవారికి అందేలా చూడాలన్నారు.ఆయా గ్రామాలలోని సర్పంచులను ఉపసర్పంచులను ఇందిరమ్మ కమిటీ సభ్యులను మండల జిల్లా నాయకత్వంతో సంప్రదింపులు జరుపుతూ పార్టీ బలోపేతం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న పరిపాలన సౌలాభ్యన్ని ప్రజలకు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, ఇచ్చే పిలుపునకు, కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల, పార్టీ చేయబోయే కార్యకలాపాలను, రాహుల్ గాంధీ చేస్తున్న సూచనలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే బాధ్యత గ్రామ శాఖలపై ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క సభ్యుడు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ లలో చురుకుగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ప్రభుత్వం ఎన్నో చక్కటి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నప్పటికీ వివాదాలను సృష్టించాలని చూస్తున్న ప్రతిపక్ష పార్టీలు భాజపా,బిఆర్ఎస్ ల తీరును ఎక్కడికక్కడ ఎండగట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, ఏఎంసి వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు వెంగలి వెంకన్న, మండల శాఖ, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు.

**గంభీరావుపేట ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలుగు కవి మరియు వ్యవహారిక భాషోద్యమ పితామహుడుగా "గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు" గారి,163 జయంతిని పురస్కరించుకుని ఈ రోజు కళాశాల లో తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.రామ్మూర్తి తెలుగు భాషను ప్రోత్సహించడానికి ఆయన తన జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేశారు.తెలుగు భాష గొప్పతనాన్ని, చరిత్రను, మరియు సంస్కృతి గురించి తెలుసుకోవడానికి, భాష యొక్క అందాన్ని అభినందించడానికి, తెలుగు మాట్లాడే సమాజానికి భాష పరిరక్షణ, ప్రచారం పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించడానికి గిడుగు వెంకట రామ్మూర్తి మరియు ఇతర తెలుగు రచయితల సేవలను గుర్తుచేసుకోవడానికి కూడా ఇది ఒక రోజన్నారు.దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష. ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966 లో తెలుగు ను రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం లోను తెలుగును అధికారిక భాషగా గుర్తించారు. ఇక 2008 లో కన్నడ తో పాటు తెలుగును ప్రాచీన భాష గా గుర్తించారు. హిందీ , బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ.. ఇతర దేశాల్లోనూ పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారు.తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగం దీపిక, భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించిందుకు అధ్యాపక బృందం అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ .కె. వి.భిక్షమయ్య,ఎ.మనోహర్, బి.శ్రీనివాస్, మహేష్,కృష్ణ ప్రసాద్, శంకర్, అఖల్య, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

---

# నీట్ పీజీ పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

## - పరీక్ష కేంద్రం వద్ద అధికారులు సమన్వయంతో పని చేయాలి

## - లోపలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి ఆగష్టు 29 ప్రజాజ్యోతి;**

జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న నీట్-పీజీ 2026 పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం డీసీపీ రామ్‌రెడ్డితో కలిసి పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి బందారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్-పీజీ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 7:30 గంటల నుంచి 8:45 గంటల వరకు మాత్రమే పరీక్షా హాల్లోకి అనుమతిస్తామని చెప్పారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డుతోపాటు ఒరిజినల్ పర్మినెంట్, ప్రొవిజనల్ ఎంబీబీఎస్ అర్హత ధ్రువీకరణ పత్రం, దాని స్వీయ ధ్రువీకరించిన జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. ప్రవేశపత్రాన్ని నిర్దేశిత విధంగా ఒకే ఏ4 పేపర్‌పై రంగుల్లో ముందు, వెనుక ముద్రించుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని టీజీఎస్ సీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఆరోగ్య సహాయకులను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ నిఘా, మొబైల్ జామర్లు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి అభ్యర్థికి హెచ్‌హెచ్‌ఎండీ తనిఖీ, మాన్యువల్ బాడీ ఫ్రిస్కింగ్ నిర్వహించాలని తెలిపారు. నమోదు సమయంలో ఆధార్ ధ్రువీకరణ, ఫొటో, ఎడమ చేతి బొటనవేలు ముద్ర, ముఖ గుర్తింపు, బార్‌కోడ్ స్కానింగ్ వంటి నిర్దేశిత ప్రక్రియలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, గడియారాలు, ఆభరణాలు, షూస్‌ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్ష పర్యవేక్షణ కోసం జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నపత్రం



ఐదు సమయ పరిమితి విభాగాలుగా ఉంటుందని, ఒక్కో విభాగానికి 42 నిమిషాల సమయం ఉంటుందని చెప్పారు. అభ్యర్థులకు నీళ్ల సీసా అందిస్తామని, రఫ్ షీట్, పెన్ను అందించబడవని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందు నమోదు ప్రక్రియ పూర్తైన అనంతరం అభ్యర్థులకు బయో బ్రేక్‌లకు అనుమతి ఉండదని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ రాజయ్య, సుల్తానాబాద్ తహసిల్దార్ బషీరుద్దీన్, రామగిరి తహసిల్దార్ సుమన్, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు

---

# విద్యార్థులకు షూలు పంపిణీ చేసిన సర్పంచ్ శ్రావణి హరీష్

**ధర్మారం,ఆగస్టు 29(ప్రజా జ్యోతి);**




పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన షూలను గ్రామ సర్పంచ్ శ్రావణి హరీష్ శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు షూలను అందజేసి,వారి విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యలో రాణించాలని సర్పంచ్ ఆకాంక్షించారు.విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూలు తదితర సౌకర్యాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత,నాగెల్లి సౌజన్య,ఉప సర్పంచ్ పూసాల మల్లేశం, వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య,కాంపెల్లి కొమురయ్య,జిల్లాల కాంతారాజు,వెల్మదాసరి అంజమ్మ,కర్నె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ఆదివారం 30 ఆగస్టు 2026

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,ఆగస్టు,29:ప్రజాజ్యోతి.**

క్రీడలను ప్రోత్సహించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా వేములవాడలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబర్ 26 నుంచి 29 వరకు అండర్ 20 బాలుర, అండర్ 16 బాలికల విభాగంలో నాలుగు రోజుల పాటు కబడ్డీ పోటీలు జరగనున్నట్లు వెల్లడించారు.శనివారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాలతో పాటు హైదరాబాద్‌ను రెండు జట్లుగా పరిగణించి మొత్తం 34 బాలుర, 34 బాలికల జట్లు పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. ఒక్కో జట్టులో 14 మంది క్రీడాకారులతో పాటు ఇద్దరు అధికారులను కలుపుకొని సుమారు 1,358 మంది ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటారని చెప్పారు..ఇప్పటికే వేములవాడలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో కబడ్డీ పోటీలను కూడా పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేజ్, గ్రౌండ్, భోజన, వసతి, ప్రోటోకాల్ తదితర కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా కబడ్డీ అసోసియేషన్, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు..యువత క్రీడల వైపు మళ్లేలా ప్రోత్సహించడంతో పాటు, గ్రామీణ క్రీడల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు సీఎం కప్ ద్వారా గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.కబడ్డీ పోటీలకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీహరితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు లను ఆహ్వానించినట్లు తెలిపారు. క్రీడల ద్వారా యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గతంలో వేములవాడ ప్రాంతంలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలకు మంచి ఆదరణ ఉండేదని, వాటిని మరింత ప్రోత్సహించేందుకు క్రీడా ప్రేమికులు ముందుకు రావాలని ఆది శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాలు, క్రీడాభిమానులు, మీడియా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.వేములవాడలో నాలుగు రోజుల పాటు సుమారు 1,358 మంది క్రీడాకారులు, కోచ్‌లు, పీఈటీలు, పీడీలు పాల్గొనడంతో పట్టణంలో క్రీడా పండుగ వాతావరణం నెలకొంటుందని ఆయన అన్నారు. ఈ పోటీలను విజయవంతం చేసి వేములవాడకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## ఎల్లారెడ్డిపేట మండల స్థాయి కే జి ఎఫ్ పాఠశాల క్రీడల పోటీలు

**ఎల్లారెడ్డిపేట ఆకాష్ 29 (ప్రజా జ్యోతి )**



ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ లో మండల స్థాయి హెచ్ జి ఎఫ్ పాఠశాల క్రీడా పోటీలను సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు జడ్పిహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డిపేట మండల ఎంఈఓ గాలి పెల్లి కృష్ణ హరి తెలియజేశారు. మొదటిరోజు అండర్ 14 అండర్ 17 విభాగాల్లో కబడ్డీ మరియు వాలీబాల్ కోకో పోటీలను నిర్వహించబడతాయి. రెండవ రోజు బుధవారం బాలుర అండర్ 14 అండర్ 17 విభాగంలో కబడ్డీ వాలీబాల్ మరియు కోకో పోటీలను నిర్వహించబడతాయి .మూడవరోజు గురువారం బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు .వయసు అర్హత 2013 అండర్ 14 జన్మించిన విద్యార్థిని విద్యార్థులు అండర్ 17 2010 తర్వాత జన్మించిన విద్యార్థి విద్యార్థులకు అర్హులు ముఖ్య గమనిక పోటీలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు ఎవరి లంచ్ బాక్స్ వారే తప్పనిసరి తీసుకొని రావాల్సిందిగా తెలియజేయునది మండల పరిధిలోని అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొని విజయవంతం చేయలాఅని నిర్వాహకులు కోరారు దీనిపై మరిన్ని వివరాలు మండల కన్వీనర్ ఎండి అక్బర్ 7702579180 సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

# యోగాతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ

## - అప్పన్నపేటలో జిల్లా స్థాయి యోగా పోటీలు




**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 29 ప్రజాజ్యోతి:**

పెద్దపల్లి జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో అప్పన్నపేట పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా స్థాయి యోగా పోటీలు ఘనంగా జరిగాయి. వివిధ వయస్సుల విభాగాల్లో విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.ముఖ్య అతిథి, సర్పంచ్ ఆరె సంతోష్ మాట్లాడుతూ యోగా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తుందని, విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ యోగా శారీరక వ్యాయామమే కాకుండా ఆరోగ్యం, ప్రశాంతత, క్రమశిక్షణను అందించే జీవన విధానమన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలు యోగాను అలవాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారికి ఉన్నత విద్య, ఉద్యోగాలు, జాతీయ, అంతర్జాతీయ పోటీల అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లా పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారు సెప్టెంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవుతారని, అక్కడ ప్రతిభ కనబరిచిన వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులకు అసోసియేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. పురుషోత్తం, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, పీడీలు, విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల నిర్వహణకు సహకరించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నిర్వాహకులకు అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**ఇల్లంతకుంట ఆగస్టు 29(ప్రజా జ్యోతి)**

సొంతింటి కల సాకారమవుతున్న వేళ పేద కుటుంబాల కళ్లల్లో కనిపించే ఆనందాన్ని చూడటం ద్వారా పొందిన అనుభూతి అనిర్వచనీయమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న 40 మంది లబ్ధిదారులు శనివారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇల్లంతకుంటలో 40 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ సొంత ఇళ్లలోకి అడుగుపెట్టడం, ఆ ఆనందోత్సవాల్లో తాను భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూసిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి వారి కలను సాకారం చేస్తోందని తెలిపారు. గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యుల కళ్లల్లో కనిపించిన ఆనందం తనను ఎంతో సంతోషానికి గురిచేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించి, వారి జీవితాల్లో భద్రత, ఆత్మగౌరవం, ఆనందం నింపడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని అన్నారు. ఈ సంతోషాన్ని, ఈ ఆత్మగౌరవాన్ని పేద ప్రజలకు ఇవ్వాలనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోరుకుంటోందని ఆయన చెప్పారు. ఇది కేవలం ఇల్లు కాదు, ఒక భరోసా అని, ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదల ఇళ్ల కలను కల్లలుగా మిగిల్చిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇల్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకున్న కుటుంబాలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని ఎమ్మెల్యేతో పంచుకున్నారు. తమకు సొంతింటి కల నెరవేరేందుకు సహకరించిన ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమాలు కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికుల సందడితో ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ, తహసీల్దార్ సురేష్, హౌసింగ్ డీఈ సాజిద్ ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, రేపాక, రామోజీపేట, వల్లంపట్ల, వెంకట్రావుపల్లి సర్పంచులు కాత మల్లేశం, చొప్పరి భూమయ్య, నేరెళ్ల విజయ్ గౌడ్, చల్ల నవీన్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఎలగందుల ప్రసాద్, తిరుపతి, తూముకుంట రాజేందర్ రెడ్డి, బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నోటు బుక్కుల పంపిణీ**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు నోటు బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రం భవనాన్ని ఆయన ప్రారంభించారు. వల్లంపట్లలో ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగోత్రి మహిళా సంఘం (వీవో) భవనాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవన ప్రారంభోత్సవం జరుపుకోవడం ముదావహమని పేర్కొంటూ స్థల ధాత కట్ట సౌమ్య–శ్రీకాంత్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సురేష్, , వల్లంపట్ల గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆల శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కట్ట సౌమ్య, పార్టీ నాయకులు ఎల్క అనిల్ కుమార్, నరేందర్, ఎలగందుల ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- డ్రగ్స్ రహిత సమాజానికి సమన్వయంతో పనిచేయాలి
- గంజాయి సాగుపై కఠిన చర్యలు.. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం
- జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 29 ప్రజాజ్యోతి:**

మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు. జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ సమావేశంలో జిల్లాలో చేపడుతున్న చర్యలను సమీక్షించారు. గంజాయి సాగు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, సాగుదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిలిపివేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, ప్రజా ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై శ్రద్ధ వహించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారు రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలోని వ్యసన విముక్తి కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. అక్రమ కార్యకలాపాల సమాచారం అధికారులకు తెలియజేయాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడభీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ,ఆగస్ట్,29:ప్రజాజ్యోతి.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. నిన్న రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ముగియడంతో, ఈరోజు తమ స్వస్థలాలకు తిరుగు ప్రయాణమైన భక్తులు ఆలయానికి తరలివచ్చారు. రాఖీ పండుగ సందర్భంగా పుట్టింటికి వచ్చిన వివాహిత మహిళలు, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ స్వగ్రామాలకు చేరుకున్న వారు వేడుకలు పూర్తి చేసుకుని, తిరిగి తమ గమ్యస్థానాలకు వెళ్లే ముందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఉదయాన్నే ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలు, అన్నపూజలు, కుంకుమ పూజలు నిర్వహించి, గండ దీపంలో నూనె పోసి తమ మొక్కులను భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు, ఎస్పీఎఫ్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు భక్తులకు పూజాదికాలు శాస్త్రోక్తంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ వివరాలను ఆలయ పీఆర్ఓ పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు.



# సెంటినరీ కాలనీలో నీట్-పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



**రామగిరి, ఆగస్ట్ 29 (ప్రజాజ్యోతి) :** సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్-పీజీ 2026 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం డీసీపీ రామ్‌రెడ్డితో కలిసి ఆయన పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనుండగా, అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి 8.45 గంటల వరకు మాత్రమే కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డుతో పాటు ఒరిజినల్ పర్మినెంట్ లేదా ప్రొవిజనల్ ఎంబీబీఎస్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్, స్వీయ ధ్రువీకరించిన జిరాక్స్ కాపీ, నిబంధనల ప్రకారం ప్రింట్ చేసిన అడ్మిట్ కార్డును తీసుకురావాలని సూచించారు. కేంద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు, సీసీటీవీ నిఘా, మొబైల్ జామర్లు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్‌హెచ్ఎండీ, మాన్యువల్ బాడీ ఫ్రిస్కింగ్ నిర్వహించాలని తెలిపారు. ఆధార్ ధ్రువీకరణ, ఫొటో, లెఫ్ట్ థంబ్ ఇంప్రెషన్, ఫేస్ కంపారిజన్, బార్‌కోడ్ స్కానింగ్ వంటి ప్రక్రియలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, గడియారాలు, ఆభరణాలు, షూస్ వంటి నిషేధిత వస్తువులను కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రం ఐదు టైమ్-బౌండ్ సెక్షన్లుగా ఉండి, ఒక్కో సెక్షన్‌కు 42 నిమిషాల సమయం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులకు వాటర్ బాటిల్ అందిస్తామని, రఫ్ షీట్, పెన్ ఇవ్వబడవని, రిజిస్ట్రేషన్ పూర్తయిన అనంతరం బయో బ్రేక్‌కు అనుమతి ఉండదని పేర్కొన్నారు. పరీక్షా సిబ్బంది నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో రామగిరి తహసీల్దార్ సుమన్, పరీక్షా కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ కార్యాలయంలో 'సర్' నోటీసుల పరిష్కార ప్రక్రియపై అఖిలపక్ష నేతలతో ఆర్డీఓ సమీక్ష సమావేశం



**వేములవాడ,ఆగస్ట్,29:ప్రజాజ్యోతి.** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ప్రక్రియలో బాగంగా నేడు వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కే.ఎస్.బీ.కుమారి అఖిలపక్ష నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించి,సర్ ప్రక్రియలో నోటీసులు జారీ అయిన ఓటర్లు సరైన గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను సమర్పించి ఓటు హక్కు పొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యావంతులు, మేధావులు సామాజిక వేత్తలు అవగాహన కల్పించాలని కోరారు.నిర్ణయించిన తేదిల్లోగా ఓటర్లు హాజరయ్యేలా,కోరిన ధ్రువ పత్రాలను సమర్పించేలా బీఎల్వోలు, బీఎల్ఏ లు కృషి చేయాలని ఆర్డీఓ కోరారు.సర్ ప్రక్రియ సంపూర్ణంగా,పటిస్టవంతంగా,పారదర్శకంగా,విజయవంతంగా జరుగుటకు గాను ప్రతి ఒక్కరు సర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.ఓటరు మార్పులు ,చేర్పులు ,స్థల మార్పిడి చేసుకోవాలను కుంటే ఫారం - 8ని,కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకున్నవారు ఫారం 6 ను అన్ని వివరాలతో,వాస్తవ సమాచారంతో బీఎల్వోలకు దరఖాస్తును అందించాలని ఆర్డీఓ తెలిపారు.సమావేశంలో అఖిలపక్ష నేతలు వి.నిత్యానందరావ్ కాంగ్రెస్, పొలాస నరేందర్ బీఆర్ఎస్,చింతలకోటి రామస్వామి గౌడ్ టీడిపి,ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31 సోమవారంన గంగారం లో. అంటరానితనం నిర్మూలన కార్యక్రమం

## - తహసిల్దార్ .రేపల్లి రాముడు.

**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .గంగారం గ్రామంలో .ఈనెల 31 సోమవారం రోజున. అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ డాక్టరు రాముడు ఒక ప్రకటనలో తెలిపారు .ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు .ప్రజాసంఘాల నాయకులు .తదితరులు హాజరుకావాలని ఆయన సూచించారు.



# ఇంటర్ విద్యార్థులకు టీసీలు ఇవ్వాలని కళాశాల ఎదుట ధర్నా

## - నేడు టీసీలు ఇవ్వకపోతే రిలే నిరాహార దీక్షకు దిగుతాం

**జమ్మికుంట, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** జమ్మికుంటలోని విస్‌డమ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా యాజమాన్యం తిప్పించుకుంటోందని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే టీసీలు అందించాలని నాయకులు డిమాండ్ చేశారు.కళాశాల విక్రయం అనంతరం టీసీల కోసం పలుమార్లు తిరుగుతున్నా యాజమాన్యం సరైన సమాధానం ఇవ్వడం లేదని గట్టు సాయిరాం, జవ్వాజి అనిల్ ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు కళాశాల యాజమాన్యంతో చర్చించారు. ఆదివారం ఉదయం 10 గంటల తర్వాత టీసీలు అందజేస్తామని యాజమాన్యం లిఖితపూర్వక హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. హామీ అమలు చేయకపోతే రిలే నిరాహార దీక్ష చేపడతామని నాయకులు హెచ్చరించారు.



# అడ్రియాల లాంగ్‌వాల్‌కు అందుబాటులోకి వచ్చిన నూతన ఏసీఈ క్రేన్





**రామగిరి, ఆగస్ట్ 29 (ప్రజాజ్యోతి) :**

అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌లో పనుల వేగాన్ని మరింత పెంచేందుకు మరో ఆధునిక యంత్రం అందుబాటులోకి వచ్చింది. మెటీరియల్ హ్యాండ్లింగ్, యంత్రాల తరలింపు, నిర్వహణ వంటి కీలక పనులకు ఉపయోగపడే నూతన ఏసీఈ/ఎస్కార్ట్స్ క్రేన్‌ను పూజా కార్యక్రమాల అనంతరం ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై, త్వరలో పదవీ విరమణ చేయనున్న ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం చేతుల మీదుగా క్రేన్‌ను ప్రారంభించడం విశేషంగా నిలిచింది. భూగర్భ గనుల్లో భారీ సామగ్రి నిర్వహణకు యంత్రాల సామర్థ్యం కీలకంగా ఉండటంతో కొత్త క్రేన్ అందుబాటులోకి రావడం ప్రాజెక్ట్ కార్యకలాపాలకు మరింత వెసులుబాటు కల్పించనుందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సమయం, శ్రమ ఎక్కువగా పట్టే పనులను యంత్ర సహాయంతో వేగంగా పూర్తి చేయడంతో పాటు మెటీరియల్ నిర్వహణలో సమర్థత పెరుగుతుందని పేర్కొన్నారు. దీంతో ఉత్పాదకత మెరుగుపడటమే కాకుండా, పనుల నిర్వహణలో భద్రతా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ధూప్‌సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, మైన్ మేనేజర్ హస్తి పెంచలయ్య, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సాయికృష్ణ, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ క్రాంతి, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ మండల కొమురయ్యతో పాటు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

---

# ఫీజుల బకాయి బిజెపి లాడాయి

## జక్కుల. తిరుపతి బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్



**వేములవాడ,ఆగస్ట్,29:ప్రజాజ్యోతి.**

బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడక ముందు అనేక ఉచిత హామీలు ఇచ్చి ఈరోజు ప్రభుత్వ ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు దాటినప్పటికీ విద్యార్థుల పట్ల వారు ఫీజులు చెల్లించకపోగా వారిపై కక్ష సాధింపు సాధిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ విద్యార్థులు అనేకమంది వారి యొక్క ఫీజు రియంబర్స్ మెంట్ రాక కాలేజీ యజమాన్యానికి విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్న తరుణంలో విద్యార్థులు చదవలేని పరిస్థితిలో ఆవేదన వ్యక్తం చేస్తా ఉన్నారు ఈరోజు అనేక ప్రైవేట్ సంస్థలు కాలేజీ సంస్థలు ఫీజు రియాంబస్ మెంట్ ప్రభుత్వం చెల్లించకపోయేసరికి మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేస్తు తెలంగాణ వస్తే బ్రతుకులు మారుతాయి అని సుమారు 1200 మంది అమరులు అయిన అమరవీరుల సాక్షిగా ఈరోజు తెలంగాణ యావత్తు యువతరం బాధపడతా ఉంది దీని కోసమా ప్రాణ త్యాగం చేసింది అని అమరవీరుల ఆత్మలు గోషిస్తున్నాయని తెలియజేస్తు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రెండు రోజులు దీక్ష నిర్వహించినటువంటి ఫీజుల బకాయి బిజెపి లాడాయి కార్యక్రమం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి బీజేవైఎం అధ్యక్షులు రాజిరెడ్డి  అధ్యక్షతన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది దీనికి అనేక మంది యువకులు పార్టీ నాయకులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల పట్ల ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది రానున్న రోజుల్లో ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ఫీజు రియాంబాష్ మెంట్ ఇవ్వాలని తెలియజేస్తున్నాం ప్రజలకు మరియు యువతరానికి విజ్ఞప్తి చేస్తున్న ప్రభుత్వాలు మారుతున్న ఉచిత హామీలు ఇస్తూ ప్రజలను యువకులను మభ్యపెడుతున్నారు గత బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ దొందు దొందే  అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి ప్రతిపక్ష పార్టీగా బిజెపి గతంలో బండి సంజయ్ గారి అధ్యక్షతన అనేక పోరాటాలు చేసి అనేక కేసులు పాలైన బిజెపి నాయకులు ఉన్నాము ఇకనైనా ప్రభుత్వ దిగివచ్చి ఫీజు బాకీయిలను వెంటనే విడుదల చేసి మరియు స్కాలర్షిప్ విడుదల చేసి నిరుద్యోగ భృతి ఇస్తానన్న ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతి కూడా ప్రకటించాలని చెప్పి కోరుతున్నాం లేనట్టు అయితే బిజెపి రాష్ట్ర పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మునుముందు అనేక కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం చేస్తామని డిమాండ్ చేస్తు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

---

# పోరండ్ల సొసైటీని సందర్శించిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. అల్గునూరు నుంచి మన్నెంపల్లి గ్రామానికి వెళ్తున్న ఆయన మార్గమధ్యలో పోరండ్ల సొసైటీకి చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను శాలువాతో సన్మానించారు. అనంతరం సొసైటీ కార్యాలయం,భవనాలను ఎమ్మెల్యే చైర్మన్, డైరెక్టర్లతో కలిసి పరిశీలించారు. సొసైటీ కార్యకలాపాలు, రైతులకు అందుతున్న సేవలు,కార్యాలయ నిర్వహణ తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు మరింత చేరువగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు.రైతులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా సహకార సంఘాల నిర్వహణ ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో  సొసైటీ సీఈవో శ్రీనివాస్,సహాయ సీఈవో సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,పులి కృష్ణ తోపాటు పలువురు డైరెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

**జమ్మికుంట,ఆగస్టు29 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మండలం బిజ్జిగిరిషరీఫ్‌లో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంజీవ్ మాట్లాడుతూ సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించొద్దన్నారు. పౌర హక్కులను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించి, అన్ని కులాలు, వర్గాల ప్రజలు సోదరభావంతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ శంకర్, గిర్ధవార్ సత్యనారాయణ, జీపీఓ పి.రాజు, సర్పంచ్ రాచపల్లి వనజ తదితరులు పాల్గొన్నారు.



# పారమిత లో ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 29(ప్రజాజ్యోతి)**

స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ద్యానచంద్ జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సమన్వయ కర్తలు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా జ్యోతిని వెలిగించి ఘనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు విద్యార్థులకు మరియు వ్యాయామ ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు రాష్ట్ర జాతీయ క్రీడాదినోత్సవ, మిత్రులకుశుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనుకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు,హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా తెలుగు భాష దినోత్సవం

## - విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు



**వేములవాడ,ఆగస్ట్,29:ప్రజాజ్యోతి.**




తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యవహారిక భాషోద్యమానికి ఆధ్యులు గిడుగు రామమూర్తి జయంతి (తెలుగు భాష దినోత్సవం), భారతదేశపు గొప్ప హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి (జాతీయ క్రీడా దినోత్సవం) సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ““ దేశభాషలందు తెలుగు లెస్స‘ అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మధురమైన భాష మన తెలుగు అని, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా ప్రసిద్ధి చెందిన మన మాతృభాష సుసంపదమైన చరిత్ర కలిగినదని, మన భావాలను వ్యక్తీకరించడానికి, మన సంస్కృతిని కాపాడుకోవడానికి భాష ఎంతో ముఖ్యమని, తెలుగు భాష గొప్పతనాన్ని, దాని ప్రాముఖ్యతను భావితరాలకు చాటి చెప్పడమే తెలుగు భాషా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని, అప్పట్లో గ్రంథాలకే పరిమితమైన కఠినమైన గ్రాంథిక భాషను సామాన్యులకు కూడా అర్థమయ్యే వ్యవహారిక భాషగా (వాడుక భాష)గా మార్చడానికి గిడుగు రామ్మూర్తి పంతులు ఎంతో పోరాటం చేశారని, పాఠశాలల్లో ,కోర్టుల్లో వాడుక భాషలో ఉపయోగించాలని ఉద్యమించారని, సవర లాంటి గిరిజన భాషలకూ లిపిని, వ్యాకరణాన్ని రూపొందించిన గొప్ప భాషా శాస్త్రవేత్త గిడుగు అని, ఆయన చేసిన ఈ నిస్వార్థ సేవలకు గుర్తింపుగా ఆయన పుట్టినరోజును తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని, భాష అనేది కేవలం మాట్లాడే సాధనం మాత్రమే కాదు అని, అది మన సంస్కృతికి ,ఆచారాలకు, మన జాతి ఆత్మ గౌరవానికి ప్రతీక అని, నేటి ఆధునిక యుగంలో ఆంగ్ల భాష మోజులో పడి చాలామంది మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇంటిలో, బయట తెలుగు మాట్లాడడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి రావడం బాధాకరమని, తెలుగు కనుమరుగై పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తెలుగువాడి పై ఉందని, అదేవిధంగా భారత దేశపు గొప్ప హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా హాకీరంగంలో ధ్యాన్ చంద్ చేసిన విశేష సేవలకు గుర్తుగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఆయనను “హాకీ మాంత్రికుడు“ అని పిలుస్తారని, ఈ రోజున దేశవ్యాప్తంగా క్రీడాకారులు, శిక్షకులను ప్రభుత్వం ఘనంగా సత్కరిస్తుందని, క్రీడల ప్రాముఖ్యతను, శారీరక దృఢత్వాన్ని యువతలో పెంచడానికి పోటీలు నిర్వహిస్తారని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఖేల్ రత్న,అర్జున అవార్డులు అందజేస్తారని, ప్రతిభగల క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని“ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తప్పనిసరిగా క్రీడలలో పాల్గొనాలి




**చొప్పదండి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):**

విద్యార్థులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ కే.లింగయ్య అన్నారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని (ధ్యాన్చంద్ జన్మదినం) పురస్కరించుకొని చొప్పదండి జెడ్పిహెచ్ఎస్(బాలురు) లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థులు అందరూ మంచి నైతిక ప్రవర్తన కలిగి ఉండి సమాజంలో తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయుల పట్ల పట్ల గౌరవభావంతో ఉండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలీల్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదు ఇస్తూ జాతీయస్థాయి రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కే.కృష్ణను, జాతీయస్థాయి క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.పద్మ, టీ.వీరేందర్, కె.శారద ,కె.శ్రీలత, ఎండీ షరీఫ్ పాషా, కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఇంటి నంబర్ల మంజూరులో అక్రమాలపై విచారణ జరపాలి

## - డీటీసీపీ అనుమతులు లేకుండా వెలసిన వెంచర్లపై కొరడా ఝుళిపించాలి

## - తహసిల్దార్,ఎంపీడీఓలకు బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు





**ధర్మారం, ఆగస్టు 29(ప్రజా జ్యోతి):**

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి నంబర్ల మంజూరు, అక్రమ వెంచర్ల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధర్మారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు స్థానిక తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్, ఎంపీడీఓ వి. సుమలతలకు బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఫిర్యాదు అందజేశారు.బీఆర్ఎస్ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో కొందరు నూతన ఇళ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుని క్షేత్రస్థాయిలో మోకాపై విచారణ లేకుండానే అనుమతి పత్రాలు,ఇంటి నంబర్లు పొందుతున్నారని ఆరోపించారు.అనంతరం అదే ఇంటి నంబర్లను ఆధారంగా చేసుకుని కొందరు తమ పేరున ఉన్న ఇళ్లను ఇతరులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ విధానం భవిష్యత్‌లో ప్రజల మధ్య ఆస్తి,భూ వివాదాలకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.2025 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇప్పటివరకు ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇళ్లకు మంజూరు చేసిన ఇంటి నంబర్లు, అనుమతి పత్రాలపై సమగ్రంగా క్షేత్రస్థాయి విచారణ నిర్వహించాలని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేసినట్లు తేలితే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**అక్రమ వెంచర్లపై చర్యలు ఏవీ?**

ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 461/ూ, 461/ూ, 461/ఇ/3, 461/జు/1/1, 461/3/3లో డీటీసీపీ అనుమతి పొందిన లేఅవుట్ లేకుండానే కొందరు అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లను విక్రయిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ప్లాట్లు విక్రయిస్తే భవిష్యత్‌లో కొనుగోలుదారులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు.ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, అక్రమ వెంచర్లను గుర్తించాలని కోరారు. డీటీసీపీ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అనుమతులు లేకుండా ప్లాట్ల విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఇంటి నంబర్ల మంజూరు నుంచి అక్రమ వెంచర్ల వరకు సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు తుమ్మల రాంబాబు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్,వార్డు మెంబర్ గాజుల రాజు,సోషల్ మీడియా కన్వీనర్ దేవి నళిని కాంత్,గుర్రం తిరుపతి గౌడ్, దేవి రాజేందర్,గంధం తిరుపతి, వేల్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాకలో ఉత్సాహభరితంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

## - విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపిన హ్యాండ్‌బాల్ పోటీలు

**ధర్మారం,ఆగస్టు29(ప్రజా జ్యోతి):**




పత్తిపాక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాకీ దిగ్గజం, భారత క్రీడా రంగానికి విశిష్ట సేవలందించిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఉత్సాహంగా హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో కీలకమైనవని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సముచిత ప్రాధాన్యతనిచ్చి పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత,ఉపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఫిజికల్ డైరెక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో హ్యాండ్‌బాల్ పోటీలు క్రమశిక్షణతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కో-ఫౌండర్ ఆదర్శ్, సభ్యులు రాకేష్, నితిన్, ఇర్ఫాన్, రిషి, మహేష్, నరేష్ తదితరులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# మదర్ థెరిస్సా పొదుపు సమితిపై ఆరోపణలు సరికాదు

## - వాస్తవాలు మా వద్ద ఉన్నాయి

## - మీడియా సమావేశంలో సమితి నిర్వాహకుల స్పష్టీకరణ

**మంథని, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):**




మదర్ థెరిస్సా పొదుపు సమితిపై నామని హరికృష్ణ చేసిన నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని సమితి లోడీ సంస్థ మంథని డివిజన్ కోఆర్డినేటర్ మేకల మల్లేశం తెలిపారు. శనివారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ (డబ్ల్యుజే) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా చేయూత అందించాలనే ఉద్దేశంతో 2001 నవంబర్ 1న సమితిని ప్రారంభించామన్నారు. అప్పటి నుంచి సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతోందని తెలిపారు. సమితిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ పత్రికల ద్వారా ప్రచారం చేయడం తమను తీవ్రంగా ఆవేదనకు గురిచేస్తోందన్నారు. సమితికి సంబంధించిన లెక్కలు, వాస్తవాలను మీడియా ముందు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.సమితి అధ్యక్షురాలు మాదేశి పద్మ మాట్లాడుతూ 2001లో ప్రారంభమైన సమితి 26 సంవత్సరాలుగా కొనసాగుతోందని తెలిపారు. సంస్థకు సంబంధించిన అన్ని లెక్కలు, వివరాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని మీడియా ముందు ప్రవేశపెట్టామని చెప్పారు. నిరాధార ఆరోపణలతో సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడం సరికాదన్నారు.సమితి కోశాధికారి నామని సుగుణ మాట్లాడుతూ సమితి అభివృద్ధి చెందుతుండటాన్ని ఓర్వలేకనే నామని హరికృష్ణ తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రూపాయి నుంచి ప్రారంభమైన సమితి నేడు ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిస్సా ఆశయాలను, మహిళల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.సమితిపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై సంబంధిత శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సమితి సభ్యులు కోరారు. సంస్థ వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికే ఈ విలేకరుల సమావేశం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సమితి డైరెక్టర్లు ఎలగందుల సరిత, పుల్లె లక్ష్మి, పుల్లె రాజేశ్వరి, తాత యాదమ్మ, ముప్పిడి మల్లేశ్వరి, ఎర్ర రాజేశ్వరి, మైదం శారద, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలే యువతకు బంగారు భవిష్యత్ బాట..

## - జమ్మికుంటలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**జమ్మికుంట, ఆగస్టు29 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు, భారతదేశం గర్వించదగిన క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. క్రీడలు యువత జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని మరింత పెంపొందించేందుకు ప్రభుత్వం, ప్రజలు, క్రీడా సంఘాలు కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు.కార్యక్రమంలో హాకీ జాతీయ క్రీడాకారులు, మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, క్రీడాకారులు బండ సాయి, జమ్మికుంట స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గండికోట సమ్మయ్య, డాక్టర్ అంబాల ప్రభాకర్, వంతడుపుల రఘు, బుర్ర కుమార్, తిరుపతి శ్రీనివాస్, కౌన్సిలర్ కొలుగూరి సురేష్, మంద రాజేష్, కంకణాల బిక్షపతి, దామెర శ్యామ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్, బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మొగులయ్య, గంగారపు రాజయ్య, రాజపల్లి గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకురాలు లక్ష్మి, శనివారం భాస్కర్, శనిగరపు జైపాల్, పూలల ప్రశాంత్, పంజాల అరవింద్, మైస వంశీ, గూడెల్లి సాయి, పంజాల శ్రీరామ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**చిగురు మామిడి/ఆగస్టు 29, ప్రజా జ్యోతి**

చిగురు మామిడి మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధ్యత కుటుంబాలను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ శనివారం పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. రేకొండ గ్రామంలో నీ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తాటికొండ సందీప్ అమ్మమ్మ కనకవ్వ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను, రామంచ గ్రామంలో నారా జగదీశ్వర్ రెడ్డి, ఇందుర్తి గ్రామంలో గౌరవేణి లచ్చవ్వ, బల్ల రాములు, సీతారాంపూర్ లో మూస్కు వెంకటరెడ్డి, చిగురు మామిడి లో కోనేటి వెంకవ్వ మృతి చెందన కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఓంటల కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అందే సుజాత, పోచయ్య, మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజ్ రెడ్డి, మాజీ మండలం అధ్యక్షులు రామోజీ కృష్ణమాచారి మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు ఉప సర్పంచ్లు కాశ బోయిన విజయలక్ష్మి, గిట్ల తిరుపతిరెడ్డి, తాటికొండ అభిషేక్ రెడ్డి, యూత్ అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, కాశబోయిన రాజు, పార్టీ నాయకులు అందే రాయమల్లు ,మహంకాళి కొమురయ్య, శ్యామకూర సంపత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సిరాజ్, రవీందర్ రెడ్డి బిల్లా వెంకట రెడ్డి,చెరుకు సంజీవ్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రామంచలో పౌరహక్కుల దినోత్సవం

## - పౌరహక్కుల దినోత్సవం లో కనిపించని పోలీస్ శాఖ

**చిగురు మామిడి /ఆగస్ట్ 29, ప్రజా జ్యోతి**

చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో అంబేద్కర్ కూడలిలో సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించగా, ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహనాచారి మాట్లాడుతూ కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో అందరం సోదరాభావంతో కలిసిమెలిసి జీవిస్తున్నామని, తమ మధ్య భేదాభిప్రాయాలు లేవని అన్నారు. రామంచ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం లో పోలీస్ శాఖ అధికారులు మాత్రం హాజరు కాలేదు. అంతేకాదు మండలంలో ఇటీవల జరిగిన పలు గ్రామాలలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాలలో పోలీస్ శాఖ అధికారులు హాజరుకావడం లేదని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారులు దృష్టి పెట్టి ఇకపై జరిగే పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాల్లో పోలీసులు హాజరయ్యే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రజినీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏఈఓ ప్రణయ్, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

## - అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు

## - ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 29 ప్రజాజ్యోతి:**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పెద్దపల్లి పట్టణంలోని రెండో వార్డు శాంతినగర్‌లో శనివారం జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఓటర్ల వివరాల పరిశీలన, మ్యాపింగ్, దరఖాస్తుల స్వీకరణ తదితర ప్రక్రియలను ఆయన పరిశీలించారు.ఓటర్ల పేరు, చిరునామా, వయస్సు, కుటుంబ వివరాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, అందుబాటులో ఉన్న రికార్డులతో సరిపోల్చిన తర్వాతే నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఒకే వ్యక్తికి బహుళ ప్రాంతాల్లో ఓటు ఉన్నట్లు గుర్తించిన సందర్భాల్లో నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో నిర్ధారణ చేయాలని ఆదేశించారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించే సమయంలో ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హత కలిగిన ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకునేలా సహకరించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, అభ్యంతరాలను స్వీకరించి నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అంశాన్ని పలుమార్లు పరిశీలించిన తర్వాతే తుది నమోదు, ధ్రువీకరణ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా బూత్ స్థాయి అధికారులు, పర్యవేక్షకులు, సంబంధిత ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి,రాస్తారోకో చేపట్టిన బీజేపీ నాయకులు,

**ఎండపల్లి, ఆగస్టు 29, ప్రజా జ్యోతి**

విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండలాధ్యక్షుడు రావు హనుమంతరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద లక్షెట్టిపేట కరీంనగర్ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడంతో విద్యార్థులు కళాశాలల్లో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువులకు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# విద్యతోపాటు యువత క్రీడారంగల్లో రాణించాలి

## - క్రీడలకు ఆకాశమే హద్దు



**రాయికల్, ఆగష్టు 29 (ప్రజా జ్యోతి)**

విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు, యువత రాణించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.శనివారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను,తెలుగు పండితులను సాలువ మెమొంటోతో ఘనంగా సన్మానించారు.అనంతరం రాయికల్ బాయ్స్ హై స్కూల్ లో బాస్కెట్ బాల్ స్టేట్ పూర్వ క్రీడాకారులు వాసం ప్రసాద్,దాసరి గంగాధర్,బందెల శ్రీనివాస్,తాటిపాముల శ్యామ్,కుర్మ సుదర్శన్ రెడ్డి, దేవేందర్ల సహకారంతో 15 వేల రూపాయలతో బాస్కెట్ బాల్ కోర్టు లో రింగ్స్,కలర్లు, బాస్కెట్ బాల్ ను అందించి కోర్టును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత,విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు.గ్రామీణ క్రీడాకారులను గుర్తించి క్రీడలపై అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడం లో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.క్రీడాకారులను తయారు చేసి జిల్లా,రాష్ట్రస్థాయిలో రాణించేలా తీర్చిదిద్ది రాయికల్ మండలానికి పేరు తేవాలన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి దూరం చేసి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యకల రమేష్, మచ్చశేఖర్,దాసరి గంగాధర్,కుర్మ సుదర్శన్ రెడ్డి,ఆడెపు రాంప్రసాద్,బాలే నిఖిల్, సాంబారు శ్రీనివాస్,పులి రమేష్,సామల్ల సత్యనారాయణ, వ్యాయామ,తెలుగు పండిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మ పెల్లిలో ఫాగింగ్ మిషన్ తో దోమల నివారణకు చర్యలు

## - సర్పంచ్ కమ్మరి స్వప్న

**కోనరావుపేట, ఆగస్టు.29(ప్రజాజ్యోతి)**

వర్షాలతో పెరుగుతున్న దోమల బెడద నుండి నివారించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం పాగింగ్ మిషన్తో చర్యలు చేపట్టారు. కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో నీ వార్డులలో బహిరంగ ప్రదేశాల్లో పాగింగ్ నిర్వహించారు. వర్షాల నేపధ్యంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ కమ్మరి స్వప్న, తెలిపారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# అభివృద్ధి పనుల పరిశీలన

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 29 ప్రజాజ్యోతి :**

పెద్దపల్లి మున్సిపల్ పట్టణ ప్రాంతంలో గల 8వ వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గౌరవ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ గారితో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో విస్తృతంగా సిసి రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణాలు కొనసాగుతున్నాయని అదేవిధంగా నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని ఉన్నత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం 8వ వార్డ్ కౌన్సిలర్ ఫరా నాజ్ - సల్మాన్ పాల్గొని వార్డు కు సంబంధించి పలు సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, కౌన్సిలర్ ఫరా నాజ్- సల్మాన్ , వార్డ్ ఆఫీసర్ , వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు వేదికలో 2వ రోజు శిక్షణ

**గంగాధర ఆగస్టు 29: (ప్రజా జ్యోతి):**

గంగాధర మండలం బూరుగుపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ & వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో 2వ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్వికే శాస్త్రవేత్త మధుకర్ హాజరై మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం, జీవామృతం, ఘనజీవమృతం తయారీ విధానం, వారి, పత్తి, మక్కజొన్న పంటలలో సమగ్ర సస్యరక్షణ చర్యల, కలుపు యాజమాన్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఏడిఏ ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్, ఆత్మ బిటిఎం స్రవంతి, ఏఈఓ సౌమ్య, వెటర్నరీ అసిస్టెంట్ చిరంజీవి మరియు బూరుగుపల్లి రైతులు హాజరయ్యారు.



# రీ సర్వే పనులు పకడ్బందీగా.. వేగవంతంగా పూర్తి చేయాలి

## - భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

## - అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆదేశం





**మేడిపల్లి,ఆగస్టు29 ప్రజా జ్యోతి**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డులను మరింత పకడ్బందీగా రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వం, పారదర్శకతతో పనులు నిర్వహించాలని సూచించారు. దమ్మన్నపేటలో క్షేత్రస్థాయి పరిశీలన శనివారం మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో కొనసాగుతున్న నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే, ఎంజాయ్‌మెంట్ రీ సర్వే పనులను అదనపు కలెక్టర్ బి.ఎస్. లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది.. ఇంకా ఎంత మేర సర్వే చేయాల్సి ఉంది.. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలేమిటని సంబంధిత రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.గ్రామాల వారీగా ఉన్న భూ విస్తీర్ణం, సర్వే నంబర్ల వివరాలను పరిశీలించిన ఆమె ప్రతి సర్వే నంబర్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా రీ సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. రీ సర్వే సందర్భంగా రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### ఆధునిక సాంకేతికతతో భూముల సర్వే

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని బి.ఎస్. లత తెలిపారు. గ్రామ సరిహద్దులను పక్కాగా నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాలను వినియోగిస్తూ వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని తెలిపారు.రీ సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లకు సంబంధించి స్పష్టత ఏర్పడుతుందని, భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ముందుగా గ్రామ సరిహద్దుల నిర్ధారణ రీ సర్వే ప్రక్రియలో తొలుత గ్రామ బౌండరీని లైసెన్స్‌డ్ సర్వేయర్లు, మండల సర్వేయర్లు కలిసి నిర్ధారిస్తారని అదనపు కలెక్టర్ వివరించారు. అనంతరం ఒక్కొక్క రైతు వారీగా భూముల రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి రైతుకు సంబంధించిన భూ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు భూ హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు.జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎంజాయ్‌మెంట్ రీ సర్వే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మేడిపల్లి మండలంలోని నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రైతుల సందేహాలకు సమాధానాలురీ సర్వే ప్రక్రియపై రైతులు, గ్రామస్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రీ సర్వే సందర్భంగా రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేసి, వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. రీ సర్వే ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ మునిందర్ , సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలి

## - ఎంపీడీఓ స్వరూప

**కొడిమ్యాల,ఆగస్ట్ 29,(ప్రజాజ్యోతి):**

గ్రామాల వాస్తవ అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీఓ స్వరూప అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వికసిత్ భారత్ గ్రామపంచాయతీ ప్రణాళికల్లో భాగంగా మండలంలోని శ్రీరాములపల్లి, తురక కాశీనగర్ గ్రామపంచాయతీల్లో 202627 సంవత్సరానికి చేపట్టాల్సిన పనుల గుర్తింపునకు తొలి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో అందుబాటులో ఉన్న వనరులు, ఇప్పటివరకు ఉన్న ఆస్తులు, మౌలిక వసతులు, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి వసతులు, విపత్తు నిర్వహణ అనే నాలుగు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పనుల ఎంపిక, అవసరాల గుర్తింపు, ప్రణాళిక తయారీ విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# యువత గంజాయికి దూరంగా ఉండాలి



## - మత్తు పదార్థాలకు అలవాటు పడితే బంగారు భవిష్యత్తు నాశనం
## - తల్లిదండ్రులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి:
## - కోరుట్ల ఎస్సై శ్యామ్ రాజ్




**కోరుట్ల, ఆగస్టు 29 ప్రజాజ్యోతి**

యువత మత్తు పదార్థాలకు, ముఖ్యంగా గంజాయికి పూర్తిగా దూరంగా ఉండాలని కోరుట్ల ఎస్సై శ్యామ్ రాజ్ పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదక పదార్థాలు యువత భవిష్యత్తును దెబ్బతీయడమే కాకుండా కుటుంబాల్లోనూ, సమాజంలోనూ అనేక సమస్యలకు కారణమవుతున్నాయని ఆయన హెచ్చరించారు.యువతలో కొందరు స్నేహితుల ఒత్తిడి, సరదా పేరుతో మొదటిసారి గంజాయిని ప్రయత్నించి, క్రమంగా దానికి బానిసలుగా మారుతున్నారని ఎస్సై శ్యామ్ రాజ్ పేర్కొన్నారు. ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమీ కాదు అనే భావన ప్రమాదకరమని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే ఉత్తమ మార్గమని సూచించారు.

### - మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

గంజాయి వంటి మాదక పదార్థాల వినియోగం చదువు, ఉద్యోగం, కుటుంబ సంబంధాలు, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు. యువత తమ విలువైన సమయాన్ని మత్తులో కాకుండా విద్య, ఉద్యోగం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవ వంటి మంచి కార్యక్రమాలకు కేటాయించాలని సూచించారు.తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులు మరియు యువతలో అవగాహన కల్పించడం కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా డ్రగ్స్ నిర్మూలనకు ప్రాధాన్యత ఇస్తోంది.

### - తల్లిదండ్రుల పాత్ర కీలకం

యువత ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పులు కనిపిస్తే తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని ఎస్సై శ్యామ్ రాజ్ సూచించారు. పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు వస్తున్నాయా అనే విషయాలను తల్లిదండ్రులు గమనించాలని కోరారు.విద్యార్థుల్లో మత్తు పదార్థాలపై అవగాహన పెంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో నిరంతరం చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. యువతను డ్రగ్స్ నుంచి దూరంగా ఉంచడం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు, యువజన సంఘాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

### - గంజాయి విక్రయాలపై కఠిన చర్యలు

గంజాయి లేదా ఇతర మాదక పదార్థాలను విక్రయించడం, సరఫరా చేయడం, వినియోగించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్యామ్ రాజ్ హెచ్చరించారు. యువతను మత్తుకు బానిసలుగా మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదన్నారు.ఇటీవల తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై పోలీసు శాఖ నిఘాను మరింత పెంచుతున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. చిన్న పట్టణాలు, విద్యార్థులు, యువతపై కూడా ప్రత్యేక దృష్టి అవసరమని అధికారులు సూచిస్తున్నారు.

### - యువతే దేశానికి భవిష్యత్తు

యువత ఆరోగ్యంగా, విద్యావంతంగా, క్రమశిక్షణతో ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎస్సై శ్యామ్ రాజ్ అన్నారు. మత్తు పదార్థాలకు ఆకర్షితులై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు.యువత చేతిలో పుస్తకం, ఉద్యోగ నైపుణ్యం, క్రీడా పరికరం ఉండాలి కానీ గంజాయి, మత్తు పదార్థాలు ఉండకూడదు. మంచి లక్ష్యాన్ని ఎంచుకుని జీవితంలో ముందుకు సాగాలి అని ఎస్సై శ్యామ్ రాజ్ యువతకు సూచించారు.

### - శ్యామ్ రాజ్ పిలుపు గంజాయికి నో చెప్పండి

కోరుట్లలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై శ్యామ్ రాజ్ కోరారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.మత్తుకు దూరం.. భవిష్యత్తుకు భరోసా. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలి అని కోరుట్ల ఎస్సై శ్యామ్ రాజ్ స్పష్టం చేశారు.




# వొర్రె స్థలంపై కబ్జా యత్నం..

# రైతుల ఆందోళన

## - పోలీసు, రెవెన్యూ అధికారులకు న్యాయం చేయాలని బాధితుల విజ్ఞప్తి

జగిత్యాల రూరల్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)

వెల్దుర్తి గ్రామంలోని సర్వే నంబర్ 93లో వొర్రెకు, దారికి వినియోగంలో ఉన్న స్థలాన్ని సాదా బైనామా ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో రైతులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామంలో ఓ వ్యక్తి ది సర్వే నంబర్ 93లో 6 ఎకరాల 08 గుంటల భూమి ఉండేదని, సుమారు 25 ఏళ్ల క్రితం చల్ల హనుమండ్లు, పశుల గంగన్న, పశుల దేవయ్య, బిరుదుల లింగయ్య తదితరులకు విక్రయించినట్లు తెలిపారు. అయితే కొనుగోలుదారుల రాకపోకల కోసం వదిలిన దారి, పూర్వకాలం నుంచి వినియోగంలో ఉన్న వొర్రె స్థలం కలిపి సుమారు 30 గుంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు.ఆ స్థలాన్ని గతంలో ఎవరి పేరునా పట్టా చేయకుండా గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఉంచారని తెలిపారు. ప్రస్తుతం వారి వారసురాలు సదరు దారి, వొర్రె స్థలాన్ని సాదా బైనామా ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని తమ స్థలంగా చూపిస్తూ కబ్జాకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.వొర్రెకు సంబంధించిన స్థలం సర్వే నంబర్లు 211, 91, 92 పరిధిలో ఉందని, అయినప్పటికీ తమ భూమిలోనే వొర్రె ఉందంటూ రెవెన్యూ అధికారులను తీసుకువచ్చి కొత్తగా దారి చూపించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. దీనిని అడ్డుకోవడంతో తమపై పోలీసులు కేసులు నమోదు చేయడంతో పాటు కుటుంబ సభ్యులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారని వాపోయారు.ఈ వ్యవహారం వల్ల తమకు సుమారు 8 గుంటల భూమి నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, పరువులు రైతులకు ఒర్రే నీరు పోయే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సంబంధిత రికార్డులు, పాత రికార్డులను,, సర్వే వివరాలను సమగ్రంగా పరిశీలించి, వొర్రె మరియు దారి స్థలాలపై వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. తమ భూమికి న్యాయపరమైన రక్షణ కల్పించి, తమకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో గ్రామస్తులు మలాసపు లింగయ్య ములాసపు రాజాం ములాసపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.